# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

## తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి

- ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి
- పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి
- మార్కెట్ రేటు ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయాలి
- స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు
- మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్



2 లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 17 | జులై | 2025 ♦ పేజీలు : 4

# దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు

- గ్రామీణ మహిళలలో ఉత్సాహం నింపిన వేడుక
- వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన డ్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.డ్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ

మిగతా 2 లో...







# ఫారెస్టు, పోడుదారుల ఘర్షణ

**గుడిసెలను తొలగింపుకు ఫారెస్టు యత్నం.**

- **అడ్డుకున్న పోడుదారులు.**

**కారేపల్లి, జూలై 16, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం మాణిక్యారం, ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ద్రోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లు గా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో

మిగతా 2 లో...

# నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

2 లో...




# 15 సం.. అభివృద్ధికి నోచుకోని రేజర్లను 18 నెలల్లో అభివృద్ధి చేశా... ఎమ్మెల్యే రాగమయి.

- బి.ఎమ్.ఆర్ సేవలు ఆదర్శనీయం.
- అత్యధిక స్థానాలు గెలిపించి సీఎం కి గిఫ్ట్ ఇవ్వాలి.

**సత్తుపల్లి జూలై16(ప్రజా జ్యోతి):** గత 15 సంవత్సరాల కాలంలో అభివృద్ధి అంటే ఏంటో తెలియని రేజర్ల గ్రామాన్ని పూర్తిగా తీర్చిదిద్దుతానని,జరిగిన ఎలక్షన్ లో భాగంగా రేజర్ల గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం రేజర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను గ్రామస్తులు బైక్ ర్యాలీతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రూ. 40 లక్షల నిర్మాణం చేపట్టిన వ్యవసాయ గోదామును ఆమె ప్రారంభించారు. అదేవిధంగా పల్లెదావకాన

మిగతా 2 లో...



## ఫారెస్టు, పోడుదారుల ఘర్షణ



(మొదటి పేజీ తరువాయి... )

విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్ డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు.

### చర్చలకు పిలిచి గుడిసె పీకేయత్నం

పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్ డీవో వస్తున్నారు. చర్చలకు రావాలని రేంజ్ కార్యాలయం నుండి పిలిచారు. చర్చలకు ప్రజాసంఘాల నాయకులైన కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ నాయక్ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్ఆర్వో , ఎఫ్ఎస్వో లు చక్రవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్ కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసి వేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతోపాటు, అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. కరపటి అరుణ, మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. అదే స్థాయిలో పోడుదారులు ఎదురించి నిలిచారు. ప్రజాసంఘాల నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ లు ఘర్షణను నివారించే ప్రయత్నం చేసినారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సె బీ.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సె గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు పిర్యాదులు చేసుకున్నారు.

## దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు



(మొదటి పేజీ తరువాయి... )

సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు,ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన డ్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని డ్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15 సం.. అభివృద్ధికి నోచుకోని రేజర్లను 18 నెలల్లో అభివృద్ధి చేశా...

(మొదటి పేజీ తరువాయి... )

రూ..50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బతుకమ్మ ఘాట్ లాంఛనంగా ప్రారంభించారు. భీమిరెడ్డి మదన్మోహన్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్సులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేజర్ల గ్రామానికి భీమిరెడ్డి సుబ్బారెడ్డి లాంటి మహానుభావులు ఉండటం అదృష్టమని, వారి చేసే ప్రతి సేవా కార్యక్రమాలు మా అండదండలు ఉంటాయని, అలాంటి వ్యక్తులు ఉండటం రేజర్ల గ్రామస్తులు చేసుకున్నా అదృష్టం అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైజర్ల గ్రామాన్ని గ్రామం మొత్తం సిసి రోడ్లతో నిర్మించామని,గత 15 సంవత్సరాల నుండి రేజర్ల గ్రామాన్ని పట్టించుకున్న నాథుడే లేడని,వర్షం వస్తే నడవలేని పరిస్థితి అని అలాంటి గ్రామాన్ని తీర్చిదిద్దామని, అంతేకాకుండా నియోజకవర్గంలోని 135 గ్రామాలను అభివృద్ధి దశలో ముందుకు ఉంచామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి 18 నెలల్లోనే విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోటి సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని అమలు చేశారని,పౌష్టికాహారం ఉండాలని 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రారంభమైన రోజు నుండి విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్,టెక్స్ట్ బుక్ లను ఇబ్బంది లేకుండా అందించారని అన్నారు. క్వాలిఫై టీచర్స్,విశాలమైన ప్రదేశం ఉండటం వలన ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఉపయోగపడాల,ని అభివృద్ధి చెంది ముందుండాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే దంపతులు సహ భక్తి భోజనం చేసినారు. గతంలో హాస్టల్లో ఎన్నో సీట్లు మిగిలి ఉండేవని,ప్రస్తుత రోజుల్లో సీటు కావాలని రికమండేషన్ కు వచ్చిన ప్రస్తుతం ఎక్కడ ఖాళీ లేని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఇంత బాగుండటానికి ఇదే నిదర్శనమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలను సంపాదించి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రతి ఒక్కరు అదే దిశగా కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా, నారాయణ వరపు శ్రీనివాస్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సి ఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు.ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు.జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని,పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు ,హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు.కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు.సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా,సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు.అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి,ఎస్.హెచ్.జి.మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి.హరికృష్ణకుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్,ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు.తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా,ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు.ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు,అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు.క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు,వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు.క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్,లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని,విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు.11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని,డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్య నారాయణ,విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ,విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు,మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు సహకరించాలి





**నేలకొండపల్లి, జూలై 16 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు స్థానికులు సహకరించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు కోరారు.మండలంలోని కట్టుకాచారం పాఠశాల విద్యార్థులకు బ్యాగ్లు పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ మరియు స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ లు సంయుక్తంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతున్నా చేతన ఫౌండేషన్ మరియు అలాగే స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తనకెందుకులే అనుకోకుండా బ్యాగ్ల కొనుగోలుకు 50 శాతం 'అందించినందుకు ప్రత్యే కంగా అభినందించారు. ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో బడులలో సౌక ర్యాలు కల్పిస్తుందని అన్నారు. అదే విధంగా స్థానికులు కూడ భాగస్వామ్యులు కావాలని సూచించారు. అనం తరం యంఈవోను పాఠశాల ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ ప్రతినిధులు యం. సురేష్, నవీన్, రషీద్, డి. సీతారామ య్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాసు, నారాయణ, సురేష్కుమార్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, అంగన్వాడీ టీచర్ పి.కుమారి, భానుమతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సామాజిక జాతీయ సేవా అవార్డు గ్రహిత బాబురావు కు ఘన సన్మానం

- సేవలు మరింత విస్తృతంగా చేపట్టాలి
- అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్







**నేలకొండపల్లి, జులై 16 ప్రజా జ్యోతి:** సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ను ఆదర్శంగా తీసుకోవాలని హైద్రాబాద్ అదనపు డీసీపీ (ట్రాఫిక్) తేజావత్ రామదాసు సూచించారు. మండలం కేంద్రంలో జరిగిన ' కార్యక్రమంలో విద్యా సేవా మరియు, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత బొడ్డు బాబురావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దివ్యాంగుడైన బాబురావు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. 52 సార్లు రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడారని తెలిపారు. విద్యార్థులను గురుకులాలు, ఇతర పాఠశాలలో చేర్పించేందుకు స్వయంగా దగ్గర ఉండి ఏర్పాట్లు చేయటం, వారికి అవసరమైన సహాయం ను అందించటం నిజంగా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సేవా కార్యక్రమాలు చేయటానికి అంగ వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యవసర సరుకులు, వైద్యశాలలో రోగులకు పండ్లు, పంపిణీ ఇతరత్రా సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సేవలు మరింతగా చేపట్టి స్ఫూర్తిదాయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల లింగస్వామి, నాగేశ్వరరావు, చిన్ని కృష్ణయ్య, తేజావత్ బిక్షం నాయక్, రామచంద్రనాయక్, ధర్మ , మాజీ సర్పంచ్ సుధాకర్ తేజ,కొమ్ము రమ, తార తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరిన వేళ



**రఘునాధ పాలెం ప్రజా జ్యోతి:** కోయచలక గ్రామంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా మొదటి విడతగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, సహకారంతో 20 మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడా నికి మంజూరు పత్రాలు ఇంద్రమ్మ కమిటీ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు తొందరగా గవర్నమెంట్ సూచించిన విధంగా ఇల్లు కట్టుకోవాలని తెలియజేసినారు. ఇల్లు రాని వాళ్లు ఎవరూ కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు మరో 15 రోజుల్లో రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం అని అన్నారు. కార్యక్రమంలో చెరుకూరి పూర్ణచంద్ర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, మాజీ సర్పంచ్ మేళచెరువు రాంప్రసాద్,చెరుకూరి ముత్తయ్య, మాదంశెట్టి హనుమంతరావు, మాదంశెట్టి సీతారాములు, చెరుకూరి కృష్ణారావు, అమరం అప్పారావు ,బలుసు పార్టీ యేసు శేషయ్య తెలగుర్ల మల్లయ్య కతదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంకి శంకుస్థాపన

- ప్రజా పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా సొంతింటి కల



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు గణేశ్వరం గ్రామంలో 17 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఖమ్మం వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రజా ప్రభుత్వం ప్రజల జీవితాల్లో వెలుగు నింపిందని అన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాంకుడోతు దీప్ల నాయక్ , మాలోతు రాము ,ఆత్మ కమిటీ చైర్మన్ దివిశాల వెంకటేశ్వర్లు , రాము కొర్ర కృష్ణ, భూక్య పద్మ గారు, కొర్ర రవి , లకావత్ మౌనిక గాజుల రమేష్ , భూక్య సోమ్లా , భూక్య బాలు , బదవత్ పంతులు, బద వత్ కృష్ణ , జోగు వీరయ్య , భూక్య నాగ ,ఇందిరమ్మ కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**నేలకొండపల్లి, జులై 16 ప్రజా జ్యోతి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమా చార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..రాష్ట్రం ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే జగదీష్రెడ్డి కి తట్టుకో లేక పోతున్నారని అన్నారు. అక్కసుతో మతిభ్రమించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బహిరంగ క్షమాపణ చెప్పకోతే తగిన 'బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అత్యంత పారదర్శకం గా వ్యవహరిస్తున్న మంత్రిని ఇష్టానుస్తారంగా అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్న మంత్రిని ఇష్టానుసారంగా మాట్లాడితే జగదీశ్ రెడ్డి ని రాష్ట్రంలో తిరగనీయమని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు కడి యాల నరేష్, మారగాని అంజయ్య, గుండా బ్రహ్మం, చెరుకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా ఎంపీవోకి అదనపు బాధ్యతలు



**కారేపల్లి,జూలై 16,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిషత్తు పూర్తి అదనపు బాధ్యతలు ఎంపీవో గా పనిచేస్తున్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన జి. సురేందర్ భూపాలపల్లి జిల్లా కు బదిలీ అయ్యారు.నూతన ఎంపీడీవో వచ్చేంతవరకు రవీంద్ర ప్రసాద్ పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహి స్తారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ ను సహచర కార్యాలయ సిబ్బంది, మండల కార్యదర్శిలు, వివిధ శాఖల సంబంధించిన ఏఈలు, మండల ప్రజలు అభినందించారు.

## సాగును తక్షణమేవిడుదల చేసి పంటలను కాపాడాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు



**తల్లాడ, జులై 16 (ప్రజా జ్యోతి ):** స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశం అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు వరి నారుమ ళ్ళు సిద్ధం చేసుకుని నారుపోసుకున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావం ఏర్పడి నారుమళ్లు ఎండిపోతున్నాయి. సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏన్కూరు వరకు వస్తున్నాయి కానీ పక్కనే ఉన్న సిరిపురం మేజర్ కు నీళ్లు అందించేదాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వెంటనే సిరిపురం మేజర్ కు నీళ్లు విడుదల చేసి నారుమళ్ళకు ప్రాణం పోయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ రుణమంటూ బురిడి

**నేలకొండపల్లి, జులై 16 ప్రజా జ్యోతి :** ఆన్లైన్ మోసాల పట్ల అప్రమతంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్న చాలా మంది యువత పట్టించుకోకుండా వారి ఉచ్చులో పడి మోసపోతున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి... సోషల్ మీడియా లో తక్కువ వడ్డీకి ఆన్లైన్ రుణాలు ఇస్తామంటూ... ప్రకటనలు (గుప్పిస్తున్నారు. దీంతో చాలా మంది అవసరాల కోసం వారి యాఫ్ లోకి వెళ్లి రుణం కోసం దరఖాస్తు చేస్తారు.. అదే తరహాలో నేలకొండపల్లి కి చెందిన ఓ యువకుడు బుధవారం ఓ యాఫ్ ప్రకటన చూసి వారిని అనుసరించాడు. అంతే మీకు రూ.2 లక్షల రుణం వస్తుందని చెప్పటంతో సదరు యువకుడు సంతోషపడ్డాడు. ముందుగా డాక్యుమెంట్స్ చార్జీల కింద రూ.4,500 చెల్లించాలని చెప్పటంతో అవి చెల్లించాడు...అంతే తరువాత మీకు రుణం మంజూరైందని చెప్పారు. కానీ రూ.9,500 జీఎస్టీ – చెల్లించాలని చెప్పారు. ముందుగా ఈ విషయం చెప్పలేదని వారిని నిలదీశాడు. ఈ క్రమంలో బాధితుడు నిర్వహాకులతో వాదనకు దిగాడు. అంతే యాఫ్ నిర్వహకులు మోసం చేశారని గ్రహించాడు. ఆన్లైన్ రుణాలను నమ్మకూడదని తెలిసి కూడ మోసపోయానని బాధితులతో వాపోయాడు. ఇప్పటికైనా యువత ఆన్లైన్ రుణాల పట్ల అప్రమతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అనంతుల మహేష్ గౌడ్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్



**పాలేరు జూలై16 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం, పాలేరు గ్రామానికి చెందిన అనంతుల మహేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ (Ph. D) పతకాన్ని పొందారు.తను చేసిన పరిశోధనల్లో, "బయ్యారం ప్రాంతం లోని ఇనుప ధాతువు పై భూగర్భ రసాయన శాస్త్రం (Applied Geochemistry) లో ప్రత్యేక అధ్యయనం" అనే అంశంపై చేసిన లోతైన పరిశోధనకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.ఈ పరిశోధనకు మార్గదర్శకులుగా ఉన్న ప్రొఫెసర్ B. శ్రీనివాస్ గారు (Applied Geochemistry Dept., OU) కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఎప్పటికప్పుడు ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక సామాన్య నిరుపేద కుటుంబం నుండి ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయిని చేరడం గొప్ప అనుభవం అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నా విద్యా ప్రయాణాన్ని కొనసాగించడం నా జీవిత లక్ష్యం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వడమే నా ఆశయం అని పేర్కొన్నారు.ఈ అరుదైన ఘనతతో పాలేరు గ్రామానికి పేరు తెచ్చిన అనంతుల మహేష్ గౌడ్ ని పలువురు ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు అభినందించారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ ది వంద సంవత్సరాల పోరాటాల చరిత్ర

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు: భాగం హేమంతరావు

**పెనుబల్లి , జూలై 16 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. బుధవారం పెనుబల్లి మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామం లో జరిగిన సీపీఐ మండల 9వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని పేదవాడి భూమికోసం భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటంలో విజయం సాధించామని అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాల ఫలితంగా హక్కులు సాధించామని ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్చివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పని చేస్తుందని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న మైనింగ్ ను అనుయాయులకు కట్టబెట్టడానికే అడవిలో విధ్వంసకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ప్రజాస్వామికవాదులు బిజెపి వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీగా అనేక సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరించి ఉద్యమ పార్టీగా కొనసాగుతున్నామని ఇది ఇక్కడి కార్యకర్తల కృషి అని అభినందించారు. అదేవిధంగా భవిష్యత్ ఉద్యమ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19, 20 వ తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు తండోపతండాలుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు సీతామాలక్ష్మి, మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, నాయకులు పొదిల భాస్కర్, తడికమళ్ళ యోబు, చిల్లి ముంత ముత్తారావు, సరియం నాగేశ్వరావు, పైద కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకోవాలి

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి,జులై 16 ప్రజా జ్యోతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని,ఆ బాధ్యత పార్టీ నాయకులు తీసుకుని ముందుకు సాగాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం కారేపల్లి మండల కేంద్రంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిల్వ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడం తో హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తూ జనవరి 26 నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గత ముఖ్య మంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలుగా చెప్పుకున్నారని ఆరోపించారు.అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి,ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజలకు దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టడం జరిగిందని,ఈ కులగణన బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లు తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు సురేందర్ మనియర్, మాజీ జెడ్పిటిసి దేవ్లా నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,ఎస్టీ సెల్ నాయకులు భీముడు,హీరాలాల్, తాజుద్దీన్,హనీఫ్,షఫీ,మజీద్ పాషా, మల్లెల నాగేశ్వరరావు,నర్సింగ్ శ్రీనివాస్,మేదరి రాజా,జిల్లా నాయకులు యడ్లపల్లి సంతోష్,దొబ్బల సౌజన్య, వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెనుబల్లి మండల చైర్మన్ చెక్కిలాల సందీప్







**పెనుబల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామానికి చెందిన చెక్కిలాల సందీప్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల చైర్మన్ గా నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస రెడ్డి బుధవారం వెల్లడించినట్లు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్కిలాల సందీప్ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్థ లక్ష్యాల కోసం పనిచేస్తానని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

## ముదిగొండPHCలో వైద్యాధికారులు ఆకస్మికంగా తనఖీ



**ముదిగొండ జూన్ 16 (ప్రజాజ్యోతి):** ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్సిడి నాన్ కమ్యూనికేబుల్ డిసాజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఫార్మసీ ల్యాబ్ వ్యాక్సిన్ రూములు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు ఎన్సీడీ సంబంధించి హైపర్ టెన్షన్ షుగర్ వంటి వ్యాధుల నివారణకు సరైన మందులు వాడకం చేసినట్లయితే ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకునే వీలుంటుందని జీవన విధానాన్ని కొంత మార్చుకొని ప్రతిరోజు వ్యాయాయం చేస్తూ ఉప్పు తగ్గించి సరైన ఆహారం తీసుకున్నట్లయితే ఇలాంటి కాంప్లికేషన్ గురికాకుండా జీవించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అరుణదేవి ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు ఫార్మసిస్ట్ సత్యవతి స్టాఫ్ నర్స్ నాగరాజుకుమారి పాల్గొన్నారు.

## కేసీఆర్ కు పట్టిన గతే జగదీశ్ రెడ్డికి పట్టడం ఖాయం

- కాంగ్రెస్ నేత తుమ్మలపల్లి రమేష్

**తల్లాడ, జులై 16 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలోనే జనా ధారణ పొందిన జననేత, ఆపద్బాంధవుడు రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై అవాకులు, చవాకులు పేరుతో చూస్తూ ఊరుకో మని, నాలుక కోస్తామని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హెచ్చరిం చారు. మంత్రి పొంగు లేటిపై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యల ను ఖండి స్తూ బుధవారం రమేష్ మాట్లాడుతూ తప్పుడు మాట లు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గతంలో పొంగులేటిపై మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఇలాగే మాట్లాడి అధికారాన్ని కోల్పో యి ఫామ్ హౌజులో ఉంటున్నాడని గుర్తు చేశారు. పేదలందరికీ ఇందిర మ్మ ఇల్లు, రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథ కాలను అందిస్తున్న నాయకుని పై మాట్లాడటం సరైనది కాదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిం చారని అన్నా రు. మరోసారి తప్పుడు కూతలు కోస్తే రాజకీయంగా కనుమరుగైపోతావని జగదీశ్ రెడ్డి ని ఘాటుగా హెచ్చరించారు.

